
గతం వ్యక్తిగతం అంటుందీ రచయిత్రి. ఔనా కాదా?

# వ్యక్తిగతం

రజని



ఇది నాలుగోసారి కాదంబరి వాష్ బేసిన్ దగ్గరికి వెళ్ళిరావడం. "అలా వున్నావేం కాదంబరీ, ఒంట్లో బాగాలేదా. సెలవు పెట్టేయవలసింది." కుర్చీలో కూలబడి కర్చీఫ్‌తో కళ్ళని ఒత్తుకుంటూన్న కాదంబరి పక్కసీట్లో పనిచేసే వనజ మాటలకి ఉలిక్కిపడింది. "నీలో ఏదో మార్పు కనిపిస్తోంది. ఆఫీసులో పనిగాని ఎక్కువగా ఉంటోందా" అంటూ పొద్దున లేస్తూనే వదిన వేసిన ప్రశ్న జ్ఞాపకం వచ్చింది. వెంటనే దానికీ, దీనికీ ఏదో పోలిక స్ఫురించి కాదంబరి ముఖం వివర్ణమైంది.

"అబ్బే-బాగానే ఉన్నాను. కొంచెం తల నెప్పి, అంతే" కొద్దిగా తడబడింది.

"ఇంటికెళ్ళి రెస్టు తీసుకో కాదంబరీ. ఆఫీసరు ఎలౌవ్ చేస్తారనుకుంటాను" సానుభూతి చూపించింది వనజ.

ఆ మాటలు పట్టించుకోనట్టు ఉండిపోయినా ఇంకెంతసేపో ఆఫీసులో ఉండలేకపోయింది కాదంబరి. ఏవేవో ఆలోచనలు మెదడును కందిరీగల్లా కుడుతున్నట్టు అనిపిస్తుంటే ఆఫీసరు పర్మిషను తీసుకుని బయటపడింది.

"ఇవాళ తొందరగా రావాలి నువ్వు. అయిదు గంటలకల్లా వస్తామన్నారు వాళ్ళు" తల్లి హెచ్చరిక చెవుల్లో గింగురుమంటోంది. అయినా ఇంటికి మాత్రం వెళ్ళబోవడం లేదు తాను.

కాదంబరి మనసులో భయం మంచు కంటే చల్లగా. చీకటికంటె భయంకరంగా పేరుకుని ఉంది.

వారం నుంచి అస్పష్టంగా అంతుపట్టకుండా ఉన్న ఓ సందేహం ఏదో ఈ వేళ విడిపోయి భయంకరమైన సమస్యగా మారి విశ్వరూపం దాల్చినట్టు అనిపించగానే నిలువునా వణికింది కాదంబరి. నిజమే తను నెల తప్పింది.

పెళ్ళి కాకుండానే ఈశ్వరరావుతో తన తొందరపాటు అనుభవానికి ఫలితం.

కాదంబరి ఒక్కసారిగా భూమి చీల్చుకుపోయి తనకు దారి ఇస్తుందేమోనని ఆశగా చూసింది.

ఏ ఉపద్రవమో వచ్చి ప్రపంచం మునిగిపోకూడదూ, పోనీ ఈ భాగ్యనగరం మీదకే ఏ ప్రళయమో విరుచుకు పడకూడదూ?

ఇవన్నీ జరగకపోతే మానె. నిలుచున్నపాటుగా తనని ఎవరన్నా హత్య చేసేస్తే ఎంత బాగుణ్ణు.

కాని కాదంబరి అనుకున్నట్టు ఒక్కటి జరగలేదు. ఊహలకి వ్యతిరేకంగా ఆమె పాదాలు మండుటెండలో అబిడ్స్ సెంటరుపై పుసాగుతూనేఉన్నాయి.

కాదంబరి ఒక్కక్షణం ఆగి చుట్టూ చూసింది. తను అలవాటుగా వచ్చేదారివైపే వచ్చేసింది. ఆమె కళ్ళముందు ఈశ్వరరావు మెదిలాడు.

అదరుతూన్న గుండెలతో ఇంటి మెట్లెక్కింది. తాళం కప్ప వెక్కిరిస్తూ కనిపించింది.

అంతవరకూ కూడదీసుకుంటున్న ఆశలు కూలిపోతుంటే నిస్సహాయంగా మూసి వున్న తలుపులవేపు చూసింది. నీరసం ఆవహించి గోడకి చేర్లబడింది.

ఇంతలో తాంబూలం సేవిస్తూ పేపరుతో వచ్చాడు ఇంటాయన. కాదంబరికి అంత దైన్యంలోనూ ఎక్కడినుంచో బలమొచ్చింది. తను ఆయనకి తెలుసు. ఇది

వరకు ఇక్కడికి రావడం ఆయన రెండు మూడు మార్లు చూశాడు. బహుశః గుర్తు పట్టే వుంటాడు.

కాదంబరి వెయ్యబోయే ప్రశ్నను ఆయన కళ్ళతోనే చదివాడు. "ఈశ్వరరావు లేడమ్మా సెలవు పెట్టి వాళ్ళ వూరు వెళ్ళాడు."

"ఎప్పుడు వస్తారో చెప్పలేదాండి" అంది కాదంబరి. ఆ గొంతులో ఎక్కడా లేని ఆత్రుత ధ్వనించింది.

"వెళ్ళింది మరి పెళ్ళికాయె. హడావిడంతా తీరద్దూ. పదిరోజులు పడుతుందేమో" కాదంబరి అదిరిపడింది.

"పెళ్ళా! ఎవరిదీ?"

"ఇంకెవరిది? అతగాడిదే. ఒక్కడే దిగుతాడో-ఆవిణ్ణి కూడా తీసుకువస్తాడో?" తన హాస్యానికి తనే నవ్వుకుంటూ అంతలో ఏదో అనుమానం తోచి కాదంబరిని ఆశ్చర్యంగా, హేళనగా చూస్తూ వెళ్ళాడాయన.

ఆ వార్త విన్నాక కాదంబరి తనకి ఇంకా పిచ్చెక్కనందుకు విచారించి ఉంటుంది. పరువు మర్యాదలకి ప్రాణం పెట్టే తల్లీతండ్రీ తన విషయం తెలిస్తే, కన్న నేరానికి ముందు తన గొంతు పిసికి, ఆ తరవాత వాళ్ళింత విషం తీసుకుంటారు కాని ఇంకోలా చేయరు.

సాయంత్రం వచ్చే పెళ్ళివారు ఆ క్షణంలో దయ్యాల్లా కనిపించారు కాదంబరికి. ఇప్పుడు తనకింక ఏం దారి?

"అప్పుడు కాదంబరి ఏం చేసిందో నాకు తెలియదు. కాని ఊహించగలను. కాదంబరి వంటి ఆడపిల్ల అలాంటి పరిస్థితుల్లో ఏం చేయగలదో" కేశవరావు చెప్పడం ఆపేసరికి కుర్చీలో వెనక్కి వాలి పైకప్పువైపు చూస్తున్నాడు రఘురాం. మిగిలినవాళ్ళు కొంచెంసేపు నిశ్శబ్దంగా అయిపోయారు.

క్లబ్బులో లైట్లు డిమ్‌గా వెలుగుతున్నాయి. కేశవరావు సిగరెట్టు వెలిగించబోతూ అందరివైపూ చూశాడు. తను ఎదురు చూసిన రియాక్షన్ నిజానికి ఒక్కరిలో చాలు. కాని కేశవరావు ఉత్సాహం పటాపంచలయిపోయింది. రఘురాం ముఖభావాలేం తేటతెల్లమవడంలేదు. కనీసం కాదంబరి పేరు చెప్పినప్పుడయినా గుర్తుపట్టి ఉండాలి రఘురాం. అతని భార్యది పూర్వాశ్రమంలో ఆ పేరే కాబట్టి.

పైగా "వస్తానోయ్. చాలా రాత్రయింది" ఆవులించి లేచి నిలబడ్డాడు. "యు కెన్ గో. మిష్టర్ రఘురాం. కాని నీ కథ తెలిసినవాళ్ళెవరైనా నిన్ను గురించి తప్పక జాలిపడతారు," అనుకున్నాడు కేశవరావు.

మర్నాడు కేశవరావు ఆఫీసు నుంచి వస్తుంటే కలిశాడు రఘురాం.

"ఒక మాట కేశవ్. నిన్నటి నీ కథలో కాదంబరి విమల కదూ. ఐ మీన్ నా భార్య విమల."

తన సంతోషాన్ని పైకి కనపడనివ్వలేదు కేశవరావు.

"నాకు తెలియదు. మీ ఆవిడతో నాకొచ్చే పరిచయంలేదు. అయినా కాదంబరిలా చాలామంది ప్రవర్తించవచ్చు" కేశవరావు భుజంమీద చెయ్ వేసి తనవైపు తిప్పుకున్నాడు రఘురామ్.

"నిజమే. విమల మనసుతో నీకు పరిచయం లేదు. ఉన్నదల్లా ఆమెతో సంబంధం మాత్రమే" కేశవరావు ఆశ్చర్యాన్ని లెక్కచెయ్యలేదు అతను.

"అంతే కాదు. విమల తల్లి కాబోతోందని తెలిసే పెళ్ళి చేసుకున్నాను. నువ్వూహించినట్టు విమల కడుపు పోగొట్టుకోడానికి ప్రయత్నించలేదు. తన తప్పును ధైర్యంగా ఎదుర్కోడానికే అంటే ఆ పుట్టబోయే బిడ్డకి తల్లిగా నలుగురిలో గుర్తింపబడడానికే నిశ్చయించుకుంది. కాని మా ఆశయాలు ఫలించలేదు. ఆమె ఆరోగ్యరీత్యా డాక్టరు సలహా మేరకు ఎబార్షన్ చేయించక తప్పలేదు."

కేశవరావు మతిపోయినట్టు నిలబడ్డా, తేరుకుని అతనివైపు హేళనగా చూశాడు.

"అలాగా-నీతిలేని ఆడదాన్ని పెళ్ళిచేసుకున్నందుకు నువ్వేమీ సిగ్గుపడటంలేదన్నమాట."

రఘురామ్ నవ్వాడు.

"మనం అయిదేళ్ళ నుంచీ ఒకచోట పనిచేస్తున్నందువల్లనేనేమో, నువ్వంటే నాకేమీ కోపం రావడం లేదు. ఇప్పుడు ఈ విషయం వెలికిదీసి నాతో చెప్పడం ద్వారా విమల అంటే నాకు అసహ్యం పుట్టి ఆమెని వదిలేస్తాననుకున్నావు. నీ ఆలోచన పొరపాటు అని చెప్పడానికే నిన్నిప్పుడు కలిసింది- వస్తాను."

కేశవరావు వదలలేదు.

"అదంతా ఆత్మ సంస్కారమని నిన్ను నువ్వు మభ్యపెట్టుకోకు."

"కాదు అప్పుడు నేను ఆలోచించింది ఒక్కటే. ఏ వ్యక్తినయినా వాళ్ళ గత జీవితాన్ని విమర్శించే హక్కు మనకి లేదు. ఎందుకంటె అది వాళ్ళ వ్యక్తిగతానికి సంబధించిన విషయం అయివుంటుంది కాబట్టి" అన్నాడు రఘురాం నిశ్చయంగా.

మరి కొన్నాళ్ళకి కేశవరావు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్‌కోసం ప్రయత్నిస్తున్నాడన్న వార్తని అతడు అతి మామూలుగానే విన్నాడు. ★


మొత్తం 54 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 12 | 17 | 10 | 15 |
| 21 | 6 | 19 | 8 |
| 14 | 13 | 16 | 11 |
| 7 | 18 | 9 | 20 |

## గొప్ప అవకాశం

(ట్రాన్సిస్టర్ల ప్రచారం కొరకు మరియు అమ్మకమునకు చేయు పథకం)

మొదటి బహుమతి; మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి ; పై మూడు అడ్డ వరుసలలో సరియైనవి అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి; (200)లెక అందరు ఎంట్రీదారులకు ఎక్కడైన ఏ అంకైన సరియైనది అయినచో సోని 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు ధర : 270/-లో సగం ధర. నిబంధనలు: దిగువ నీయబడినవి జాగ్రత్తగా చూడండి. 1. ఖాళీ కాగితముపై 7 నుండి 22 వరకుగల అంకెలను ఉపయోగించి ఎటు కూడినా మొత్తం 58 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డు సొల్యూషన్ మా కార్యాలయమునందుంచబడినది. అది ఎమ్. డి. చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు ఈ సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేని యెడల మొదటి. రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందిన వారు పోస్టేజి ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. 5. మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 6. ఫలితము మరియు స్టేషనరీ కొరకు 45 పైసల స్టాంపులు పంపండి. 7. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 8 లావాదేవీలు అలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే.

ముగింపు తేదీ : 24-4-77 ఫలితం : 28-4-77

MAYUR TRADERS (AJS-58) Jaiganj, ALIGARH-30.